ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -226 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 17 జూన్ 2025

# యోగా జీవితంలో భాగం కావాలి



## విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన

-అధికారులకు పలు సూచనలు చేసిన బాబు



- విశాఖలో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ప్రపంచ రికార్డు లక్ష్యంగా భారీ యోగా కార్యక్రమం
- జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో యోగా డే, హాజరుకానున్న ప్రధాని మోదీ
- సుమారు ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశం
- కార్యక్రమానికి ముందు మాక్ యోగా నిర్వహించాలని అధికారులకు సూచన

విశాఖపట్నం, **జూన్ 16 ఆంధ్ర ప్రగతి:** యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మిగతాది 2లో...

# డిజిటల్‌గా జనగణన



## గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర హెూంశాఖ

## రెండు దశల్లో గణన, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం

## ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం

**జూన్ 16 ఆంధ్ర ప్రగతి:** దేశవ్యాప్తంగా 16వ జనాభా గణనకు సంబంధించి కేంద్ర హెూంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది 8వ జనగణన కావడం గమనార్హం. ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో డిజిటల్ గా నిర్వహించి, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మిగతాది 2లో...

## పులివెందుల రాజకీయం చేస్తే..

# తోక కట్ చేస్తా

**విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా**

**ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

,విశాఖపట్నం, **జూన్ 16 ఆంధ్ర ప్రగతి:** :వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే...మిగతాది 2లో...



## ఎన్ని కేసులు పెట్టిన

# భయపడేది లేదు

- ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్



2లో

## జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు ఆంక్షలు

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

2లో



# నేటినుంచే రైతుభరోసా

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండావర్తింపు
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, **జూన్ 16 ఆంధ్ర ప్రగతి:** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం.

మిగతాది 2లో...





## ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

6లో

## మోదీకిసైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

- భారతీయులందరికీ దక్కిన గౌరవమన్న ప్రధానమంత్రి
- ఇరుదేశాల మైత్రికి ఈ పురస్కారం అంకితమని వ్యాఖ్య
- భారత్-సైప్రస్ బంధం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని పర్యటన



2లో

## నిలకడగా సోనియా ఆరోగ్యం

- సోనియాగాంధీ హెల్త్ బులెటిన్ విడుదల
- ఉదర సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరిన సోనియాగాంధీ
- సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు
- వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్లు వెల్లడి



2లో

# మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

**జూన్ 16 ఆంధ్ర ప్రగతి:**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం సైప్రస్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను ప్రధాని మోదీ అందుకున్నారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రధాని మోదీకి అందజేశారు. ఈ గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిందని, ఇది ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన సాంస్కృతిక సంబంధాలకు, సోదరభావానికి, వసుధైక కుటుంబం అనే భావనకు నిదర్శనమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ పురస్కారాన్ని అందుకున్న అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, సైప్రస్ ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును భారత్-సైప్రస్ దేశాల మధ్య ఉన్న చిరకాల స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ



గుర్తింపు ఇరు దేశాల శాంతి, భద్రతలు, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత, శ్రేయస్సు వంటి అంశాలపై పరస్పర నిబద్ధతను మరింతగా పటిష్టం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారత్-సైప్రస్ మధ్య క్రియాశీల భాగస్వామ్యం సరికొత్త శిఖరాలకు చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలు తమ పురోగతిని బలోపేతం చేసుకోవడమే కాకుండా, ప్రపంచంలో సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి కూడా తమ వంతు సహకారం అందిస్తాయని ఆయన తెలిపారు.
ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా సైప్రస్ చేరుకున్నారు. లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదరంగా స్వాగతం పలికారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన భారత్, సైప్రస్ సంబంధాలలో ముఖ్యమైన ప్రగతికి దోహదం చేస్తుందని, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాలలో కలిసి పనిచేసే అవకాశాలు మరింతగా పెరుగుతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సైప్రస్ పర్యటన ముగించుకున్న అనంతరం, ప్రధాని మోదీ కెనడాకు వెళతారు. అక్కడ జీ7 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఆ తర్వాత క్రొయేషియాకు వెళ్లనున్నారు.

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

హైదరాబాద్, **జూన్ 16 ఆంధ్ర ప్రగతి:**
సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.
ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్ఠను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేదు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేడు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తిప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే..



÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రొటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.

# యోగా జీవితంలో భాగం కావాలి

(మొదటి పేజీ తరువాయి)
ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.
యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.
సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు. పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "యోగా నిర్వహణలో మనం



ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు వెల్లడించారు. "ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. "మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం" అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం" అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు.

# డిజిటల్‌గా జనగణన

(మొదటి పేజీ తరువాయి)
జనగణనలో భాగంగా తొలిసారి కులాల వారీగా కూడా గణాంకాలను సేకరించనున్నారు. ఈ సమగ్ర ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పనిచేయనున్నారు. వీరికి సహాయంగా మరో 1.34 లక్షల మంది ఇతర సిబ్బంది కూడా ఈ విధుల్లో పాలుపంచుకోనున్నారు.
జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఈసారి పూర్తిగా డిజిటల్ రూపంలో జరగనుంది. గణన సిబ్బంది ట్యాబ్లెట్ పరికరాల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. అంతేకాకుండా, ప్రజలు తమ వివరాలను తామే సొంతంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించనుంది. ఇందుకోసం ప్రత్యేక పోర్టళ్లు, మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకురానుంది.
సేకరించిన సమాచారం యొక్క భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. డేటా సేకరణ, బదిలీ మరియు నిల్వ ప్రక్రియలను అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో నిర్వహిస్తామని తెలిపింది. 15 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక సమాచారాన్ని అందించనుంది.

# నేటినుంచే రైతుభరోసా

(మొదటి పేజీ తరువాయి)
ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విసృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)
వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు. వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీనిని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ ఫుల్‌గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు.

# జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు ఆంక్షలు

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

గుంటూరు, **జూన్ 16 ఆంధ్ర ప్రగతి:** జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించ నున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్ళారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టి నల్ల బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్ళే రాళ్ళు వేసి మావాళ్ళ మీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు ÷ర్ అయ్యారు. అయితే, పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. జగన్ వెళ్తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టే వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్తున్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్ళాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. మీరు ఎన్నాళ్లు అనిచి వేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు మంచితనాలు చాలా చూశాం.. భయపడితే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

# నిలకడగా సోనియా ఆరోగ్యం

**జూన్ 16 ఆంధ్ర ప్రగతి:**
కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ (78) అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.
న్న రాత్రి సోనియాగాంధీకి అస్వస్థతగా అనిపించడంతో, ఆమె వ్యక్తిగత సిబ్బంది వెంటనే స్పందించి ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా ఆమె ఉదర సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నిన్న రాత్రి 9 గంటల సమయంలో ఆమెను ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో చేర్పించినట్లు గంగారామ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. "సోనియాగాంధీ ఉదర సంబంధిత సమస్య కారణంగా నిన్న రాత్రి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. వైద్యుల బృందం ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోంది" అని డాక్టర్ అజయ్ స్వరూప్ ఈరోజు విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 17 జూన్ 2025

# బాబు ఉద్యోగమైన ఇవ్వండి..

**లేదంటే నిరుద్యోగ భృతి అయిన అమలు చేయండి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 16:** సీఎం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి జీ నాగరాముడు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.నంద్యాల పట్టణంలోని స్థానిక సామి రెడ్డి భవన్ నందు ఉద్యోగ, నిరుద్యోగ భృతి పోరాటానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసులు, నాగరాముడు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు అప్పుడు ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం యువకులను మోసం చేసిందని ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని ఇవ్వకుండా నిరుద్యోగులను దగా చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంపద సృష్టించి 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని లేదంటే నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి మర్చిపోయి కాలయాపన చేస్తూ 2014 ఎన్నికల మాదిరిగానే చివరి మూడు నెలల్లో నిరుద్యోగ భృతి ఇచ్చే విధంగా నిర్లక్ష్యం చేస్తున్నారని అయితే ముఖ్యమంత్రి నిర్లక్ష్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా యువకులు నిరుద్యోగులు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం మెడలు వంచన ఉద్యోగాల, లేకుంటే నిరుద్యోగ భృతి సాధించేందుకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర గవర్నర్ కి అర్జీలు పంపే కార్యక్రమం శ్రీకారం చెప్పిందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఉద్యోగాలైన కల్పించాలి లేదంటే వెంటనే నిరుద్యోగ భృతి అలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ఏడుపక్షంలో ఏఐవైఎఫ్ గా రాష్ట్రవ్యాప్తంగా సమరశీల పోరాటాలు 20 ఇస్తామని ఎమ్మెల్యే మంత్రుల ఇల్లను ముట్టడిస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాదు రవి ,విష్ణు, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన

## ఎస్.డి.ఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజ్ విద్యార్థులు





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 16:**
ఈ నెల 14 వ తేదిన విడుదల అయిన ఎన్టిఏ నీట్ 2025 ఫలితాల నందు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన ఎస్.డి.ఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజి విద్యార్థులు పి. భువన్ తేజ -610 మార్కులు (ఏఐఆర్ - 221), పివి. జితేంద్ర - 543 మార్కులు (ఏఐఆర్ %-% 6586), వై ద శిక్షిత్ రెడ్డి - 535 మార్కులు (ఏఐఆర్ - 8446), ఎం ముని జాహ్నవి - 530 మార్కులు (ఏఐఆర్ - 9642), బి. హనోక్ స్ఫురణ రాజ్ - 424 మార్కులు (ఏఐఆర్ - 8774(ఎస్సీ), వై. అఖిల - 414 మార్కులు (AIR- 10611 (ఎస్సీ)) తో ప్రభంజనం సృష్టించడంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విద్యార్థులను వారి కార్యాలయం నందు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మన నంద్యాల విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్ లో ఇలాంటి ర్యాంకులు సాధించిడం మన నంద్యాల జిల్లాకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భముగా అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యర్థినీ, విద్యార్థులను మరియు ఇందుకు కృషి చేసిన చైర్మన్ శ్రీ కొండా రెడ్డి ని మరియు అధ్యాపకులను మంత్రి ఫరూక్ ప్రత్యేకముగా అభినందించారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని, మన నంద్యాలను దేశ స్థాయిలో నిలబెట్టాలని మనస్పూర్తిగా కోరుకుంటునట్లు తెలియజేశారు. అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఈ ఫలితాలు రావడానికి గల కారణం మాకు బోధించిన మా అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం అని తెలియజేయడం జరిగినది. ఉత్తమ ఫలితాలు రావడంతో మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సన్మానించబడడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తెలిపారు. అలాగే ఈ ఫలితాలు రావడానికి కృషి చేసిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం వారికి చైర్మన్ శ్రీ కొండా రెడ్డి ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపార దోపిడీని అరికట్టాలి.

**ఆంధ్రప్రగతి ఓర్వకల్లు జూన్ 16:**
ఓర్వకల్లు మండల కేంద్రంలో ఉన్న ప్రవేట్, కార్పొరేట్ స్కూళ్లలో యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, లను స్కూల్లో విక్రయిస్తున్న విద్యా సంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల అద్వర్యం లో మండల పరిషత్ అఫిష్ నందు దర్న కార్యక్రమం నిర్వహించి ఎంపీడీఓ, అలాగే ఎంఇఓ 2 ఓంకార్ యాదవ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్విఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అద్యక్షుడు అయ్యన్న ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అద్యక్షుడునాగ సురేంద్ర యాదవ్ లు మాట్లాడుతూ ప్రవేట్, కార్పొరేట్ స్కూల్లు పెద. బడుగు బలహీన వర్గాల వారికి విద్యను అందని ద్రాక్ష లాగ చేస్తు కేవలం ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా బహిరంగంగా విద్యాసంస్థలను అంగళ్లుగా మార్చి బుక్స్, యూనిఫామ్ పేరుతో అక్రమ వ్యాపారం



చేస్తుంటే అధికారులు మాత్రం ఆవైపుగా చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు? మరోవైపు మేము నిర్ణయించిందే ఫీజు, ప్రభుత్వ నిబంధనలు మా దగ్గర పని చేయవని వేలాది రూపాయలను అడ్మిషన్ ఫీజుల రూపంలో తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, విద్యాసంస్థలను వ్యాపార సామ్రాజ్యాలుగా మార్చుకుని మా వద్ద మాత్రమే కొనాలి అనే హుకుం జారీ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు చేసేది లేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస మౌలిక వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే ఎన్నికల ప్రచారం తలపించే విధంగా రంగురంగుల కరపత్రలతో అసత్య ప్రచారాలు నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టి యూనిఫామ్ బుక్స్ షూ టై బెల్టు లను విక్రయించే విద్యాసంస్థలను సీజ్ చేసి గుర్తింపు రద్దు చేసి వారిపై క్రిమినల్ కోసం నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలోఉద్యమం ఉద్రికత చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాము వేంకటేష్ మధు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ మందిరంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పూజలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 16:**



నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో ఉన్న అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) కు సందర్శించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పూజలు చేశారు. ఇస్కాన్ మందిరంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ శ్రీ కృష్ణ బలరాములను, శ్రీల ప్రభుపాదుల వారిని దర్శించుకున్నారు. మందిరంలో జరిగే సేవా కార్యక్రమాలను వివరంగా మందిర అధ్యక్షులైన శ్రీమాన్ రఘువంశ రామదాసు ని అడిగి తెలుసుకున్నారు. మందిరంలో జరిగే కార్యక్రమాలను చూసి చాలా సంతోషించారు. ఇస్కాన్ నంద్యాల మందిర అధ్యక్షులైన రఘువంశ వంశ రామదాసు భవిష్యత్తులో కట్టబోయే ఇస్కాన్ మందిరం నిర్మాణం కొరకై స్థలం గురించి ఎంపీతో చర్చించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఇస్కాన్ నంద్యాల మందిర భక్త బృందము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఇస్కాన్ మందిర భక్త బృందం శ్రీమాన్ రఘువంశ రామదాస్, శ్రీమాన్ చరణారవింద దాస్, శ్రీమాన్ ఏకనాధ కృష్ణ దాస్ తదితరులు ఉన్నారు.

# అయ్యలూరు గ్రామంలో చెరువు పూడికతీత పనులను ప్రారంభించిన ఫిరోజ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూన్ 16:**
అయ్యాలూరు గ్రామంలోని పెద్ద చెరువు కట్ట వద్ద 38 లక్షల రూపాయల నిధులతో పూడిక తీత, నిర్వహణ మరియు మరమ్మత్తుల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ పాల్గొని తన చేతులా మీదుగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రన్న ప్రభుత్వం చెరువుల పూడిక తీత, నిర్వహణ మరియు మరమ్మత్తుల పనులు చేపట్టి వర్ష కాలంలో కురిసే ప్రతి వర్షపు చినుకును ఒడిసిపట్టి రైతులకు సాగునీరుకు ఇబ్బందులకు గురవ్వకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. అయ్యాలూరు గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించి అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా గ్రామస్తూలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యలూరు సర్పంచ్ ఓబులేసు, టీడీపీ నాయకులు త్రిలింగేశ్వర్ రెడ్డి, అజీమ్,గడ్డం వరమయ్య, నీటి సంఘం అధ్యక్షులు విజయశేఖర్ రెడ్డి,ప్రాణావనంద్ రెడ్డి,మనోహర్ రెడ్డి, జైలన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూములను కాపాడండి.

**-పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.**

**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 16:**



మహానంది మండలంలోని అక్రమార్కుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. సోమవారం బుక్కాపురం గ్రామంలో మండల సిపిఐ కార్యదర్శి ఆర్ సామెల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహానంది మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ భూములను పార్టీ అధికారంలో ఉంటే, ఆ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని తెలిపారు. ఆ ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకొని, ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని, పేద ప్రజలకు పంచుతామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలల్లో భాగంగా, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఏడాది గడుస్తున్న అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, ఆంజనేయులు, రాజేశ్వరయ్య, ఆటో బాషా,గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించండి.

**పరిష్కారంపై ఫీడ్ బ్యాక్ ను సేకరించండి.**

**నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించండి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 16:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అనంతరం పలు అంశాలపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూసర్వేకు సంబంధించి 292 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్నాయని సంబంధిత



దరఖాస్తులను గ్రామాల వారీగా గ్రామ సర్వేయర్లకు పంపి వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని లాండెడ్ సర్వే ల్యాండ్ అండ్ సర్వే ఏడిని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి 1131 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్నాయని త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్డీవోలు తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 20వేల పరిష్కరించిన ఫిర్యాదులపై ఫీడ్ బ్యాక్ ను సేకరించాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి ఆధార్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, మన మిత్రకు సంబంధించి ఇంకా 11వేల మందిని నమోదు చేయాలన్నారు. జియో ట్యాగింగ్ కు సంబంధించి ఇంకా 683 సర్వీసులు పెండింగ్ ఉన్నాయని, అదే విధంగా ఈ-కెవైసి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

**పిజిఆర్ఎస్ లో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

1) బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని వీవర్స్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగ డ్రైనేజీ కాలువలు, సైడ్ కాలువలు లేనందున కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే మంచి నీటి సమస్య కూడ ఉందని....మా కాలనీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వీవర్స్ కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

2) రుద్రవరం మండలం బిరవోలు గ్రామ వాస్తవ్యుడు నరేష్ తన కూతురు ఆరవ తరగతి జ్యోతిరావు పులే స్కూల్ పాణ్యంలో చదువుతున్నదని తల్లికి వందనం డబ్బులు తల్లి చనిపోయినందున తండ్రి అయిన నా అకౌంట్లో వేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 172 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# "తల్లికి వందనం" 25వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదుల స్వీకరణ.

**ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకం అమలు.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 16:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమ అనంతరం తల్లికి వందనం కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడిన వారి అభ్యంతరాలు/ఫిర్యాదులను ఈ నెల 25వ తేదీలోగా తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే కొంత మంది తల్లులకు అందుకు సంబంధించిన నగదు జమ కాలేదని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. సదరు దరఖాస్తులను రాష్ట్ర స్థాయిలో 26, 27 తేదీలలో పరిశీలించి అందుకు సంబంధించిన నగదు జూలై 5వ తేదిలోగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయని... స్పెషల్ అధికారులు సంబంధిత పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఉన్న మౌలిక సదుపాయాలను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఉన్న వసతులకు సంబంధించిన ఫోటోలను తీసి పంపాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీఓ, తాసిల్దార్లను ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జర్నలిస్టు పిల్లల చదువులకు భరోసా..!

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా. -నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 16:**
జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయుల పిల్లల చదువుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు.
సోమవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన పీజీఆర్ఎస్ లో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల మిత్రబృందం నంద్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని వినతి పత్రాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ విషయంలో ప్రభుత్వ జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు మీకు సహకారం అందిస్తారని భరోసనిచ్చారు.అదే విధంగా రానున్న రోజుల్లో ఫీజు రాయితీపైన విద్యాశాఖ అధికారులు సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల పిల్లల





భవిష్యత్తు కోసం ఉచిత విద్య అందించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరగా, సానుకూలంగా స్పందించారన్నారు.
త్వరలో ఈ విషయంపైన కలెక్టర్ ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉందన్నారు. జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాత్రికేయుల సంరక్షణకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు.
కేవలం పాత్రికేయులకే కాకుండా ప్రజా సమస్యలపైన కూడా ఐరా పనిచేస్తుందని తెలిపారు. ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీను మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం, మరియు తమ హక్కుల సాధన





కోసమే ఐరా పనిచేస్తుందని,రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐరా పనిచేస్తుందని అన్నారు. పాఠశాలలో ఫీజులు కట్టలేని కలం వీరులకు మేమంతా అండగా ఉంటూ వారి సంక్షేమం మరియు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరా రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,జిల్లా కార్యదర్శి రంగ మరియు ఐరా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

## తల్లికి వందనం అమలు అభినందనీయం.!

**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.**

**-అర్హత ఉండి జమ కానీ వారికి 5 తేదీన రెండవ విడతలో జమ అయ్యే అవకాశం.**

**-38వ వార్డు ఇంచార్జ్ టిడిపి సీనియర్ నాయకులుతాటికొండ బుగ్గ రాముడు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 16:**
ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని టిడిపి సీనియర్ నాయకులు 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా తల్లికి వందనం పేరుతో కూటమీ ప్రభుత్వం తల్లుల ఖాతాలలో సొమ్ము జమ చేస్తుందన్నారు. ఇది చాలా శుభ పరిణామం తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని,విద్యార్థిని విద్యార్థులకు ఇది ఎంతో గాను ఉపయోగపడుతుందనీ టిడిపి సీనియర్ నాయకులు బుగ్గ రాముడు తెలిపారు.చదువుకునే విద్యార్థులు



ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని అన్న మాట ప్రకారం డబ్బులు తల్లుల ఖాతాలలో జమ అవుతున్నాయి.విద్యకు ప్రభుత్వాలు చేయూతనివ్వాలన్నారు.సమాజంలో విద్యకు ప్రాముఖ్యత పెరిగిందని,ఆర్థిక పరిస్థితులు ఉన్న లేకపోయినా పిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. నేటి ఆధునిక చదువులలో ఫీజులు తల్లిదండ్రులకు భారంగా ఉంది అని చదువుకయ్యే ఖర్చులు పెరిగాయి.అటువంటి తరుణంలో పిల్లల చదువులకి ప్రభుత్వం సహాయం అందించి ప్రోత్సహించటం విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం భరోసా కల్పించినట్లు అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీప్రభుత్వం అందించిన సహాయానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని 38వ వార్డు ఇంచార్జ్ తాటకొండ బుగ్గ రాముడు తెలిపారు.

---

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా. -సిపిఎం

**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జూన్ 16:** అర్హులైన పేదలందరికీ కూటమి ప్రభుత్వం రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాల్లో కాపురం ఉన్న పేదలందరికీ 30 జీఓ ప్రకారం పట్టాలి ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీకార్యదర్శి ఏ. రణధీర్, నాయకులు పి మా భాష, జి నాగేశ్వరరావు, కోరారు. సోమవారం పట్టణంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పక్కా గృహాలు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, గత అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వ స్థలాల్లో కాపురం పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు ఏ. రణధీర్ మాట్లాడుతూ పేదలకు సెంట్ న్నారా ఇస్తామంటున్నారు గతంలో మూడు సెంట్లు ఇచ్చారు ఇప్పుడు రెండు సెంట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గత ప్రతిపక్ష నాయకుడు



చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కొనకుండా గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు ఇచ్చారని, దాంట్లో కూడా అనేక మందికి తొలగించారన్నారు.మేము అధికారంలోకి వస్తే పట్టణాలలోని పేదలందరికీ రెండు సెంట్లు స్థలం, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయించి తమ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. అలాగే 2001 2003లో ఇచ్చిన పటాదారులకు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలలో కూడా చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా పట్టాలు రద్దు చేశారని అలాగే జగనన్న కాలనీలలో స్థలాలు వచ్చిన పేదలు వేల రూపాయలు ఖర్చు చేసుకొని ఇల్లు నిర్మించుకుంటే హైవేలో మీ స్థలాలు పోయాయి మీకు కొత్త స్థలాలు ఇస్తామన్నారు. కానీ ఆ స్థలాలు నేటికీ ఇవ్వలేదన్నారు. 2001 23లో పట్టాలు వచ్చి నేటి వరకు స్థలాలు రానివారికి అలాగే అర్హులైన పేదలందరికీ జగనన్న కాలనీలలో హైవేలో స్థలాలు పోయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ పెన్షన్స్ ఇవ్వాలని, పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో గత అనేక సంవత్సరాల నుంచి కొట్టాలు వేసుకొని కాపురమున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రత్న రాధిక మాట్లాడుతూ సర్వే చేయించి ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ ఏ. సురేంద్ర, వీరన్న, షైక్ ఇస్మాయిల్, చందా వారి వెంకటేశ్వర్లు, బిఎస్ వలి , ఏ. కిరణ్, పాల శివుడు,మహమ్మద్,గణపతి, నబి,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

---

### పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

## కార్యక్రమానికి 114 ఫిర్యాదులు.

**-విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**-ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి... అధికారులను ఆదేశించిన ఎస్పీ.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 16:** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 114 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

---

## భారతీయ మహిళలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు.

**-విద్యతోనే మహిళా వికాసం.**

**-దేశం కోసం ప్రతి మహిళా ఝాన్సీలక్ష్మి బాయ్ కావాలి.**

**-భారత మహిళా సైనికుల త్యాగం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 16:**
ప్రపంచంలోనే భారతీయ మహిళలకు ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉందని, ఇటీవల బ్రెజిల్ దేశంలో జరిగిన 11వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో తాను ప్రత్యక్షంగా పాల్గొని చూశానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల ఎస్ బి ఐ కాలనీలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ బాలికల హాస్టల్ ఆవరణలో
9వ ఆంధ్ర ఎన్సిసి గర్ల్స్ బెటాలియన్ కర్నూల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న కంబైన్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు (సి ఎ టి ఇ ఒదది -4) జూన్ 8 నుండి 17వరకు పది రోజుల క్యాంపు నిర్వహణలో క్లోజింగ్ సెర్మనీ (ముగింపు కార్యక్రమం) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రపంచంలోని ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలోని మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, దీంతో మహిళా సాధికారత సాధ్యం అవుతుందన్నారు. దేశం కోసం ఎంతమంది మహిళలు త్యాగం చేశారని, ఇంకా చేస్తూనే ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థిని ముందుకు సాగాలని, దేశం కోసం ప్రతి మహిళా ఝాన్సీ లక్ష్మిభాయ్ కావాలని ఎంపీ శబరి పిలుపు నిచ్చారు.
తల్లిదండ్రులు కూడా బాలికల చదువులు మధ్యలో ఆపవద్దని, విద్యతోనే మహిళా వికాసం



సాధ్యమౌతుందన్నారు. మహిళలు తమ కాళ్ళపై నిలబడేందుకు భారత ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళా పక్షపాతీ ప్రభుత్వం అని ఎంపీ శబరి వివరించారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయి ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం లో భారత మహిళా సైనికుల త్యాగం మరువలేనిదన్నారు. ఎన్ సి సి విద్యార్థునులు ఎంతో ధైర్యవంతులని, భారత సైన్యంలో చేరి దేశసేవ చేయాలని ఎంపీ శబరి పిలుపు నిచ్చారు.
నంద్యాల పట్టణంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో శ్రీ రామకృష్ణ విద్యాసంస్థలు విద్య అందించడం, ఆ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణా రెడ్డి విద్యార్థుల బాగుకోసం చేస్తున్న సేవలు గొప్పవని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు.
టీడీపీ రాష్ట్ర యువనేత ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ నిజమైన మహిళా సాధికారత అంటే మన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిదర్శనం అని, నంద్యాల కీర్తి ప్రతిష్ట ప్రపంచ వేదికలలో వినిపిస్తున్నారని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు మన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఇస్తున్న ప్రాధాన్యత, ప్రోత్సాహమేనన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ కళాశాలల నుంచి వచ్చిన సుమారు 600 మంది ఎన్ సి సి క్యాడేట్స్ దేశ భక్తి పాటలు, నాటికలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్ గా నిలిచాయి, శ్రీ రామకృష్ణ విద్యాసంస్థ అధినేత డాక్టర్ జి. రామకృష్ణా రెడ్డి, పీజీ కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, విజయకుమారి, క్యాంపు కమాండెంట్ కాల్నెల్ జోబి ఫిలిప్
డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కాల్నెల్ శ్రీ ప్రియ, డాక్టర్. లలితా సరస్వతీ, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 16:** వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం స్టాప్ డయేరియా పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల నీరు కలుషితం కాకుండా మున్సిపల్ కమీషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈఓఆర్డిలు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో ఎక్కడైతే చెత్త చెదారం ఎక్కువ ఉంటుందో వాటిని ఆశా, ఎఎన్ఎం వెక్టార్ యాప్ లో ఫోటో తీసి అప్లోడ్ చేయడం జరుగుతుందని, వాటిని పంచాయతీ సెక్రటరీ పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. అదే విధంగా వాటర్ అండ్ శానిటేషన్ యాప్ లో కూడా హెచ్2ఎస్ పరీక్షలు నిర్వహించి ఎక్కడా నీటి కలుషితం జరగకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. అదే విధంగా పిఆర్ వన్ యాప్ లో సరైన డేటా నమోదు చేయాలన్నారు.

### తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు

# రెడ్ క్రాస్ ద్వారా ఉచిత రక్తం అందిస్తాం.

**రెడ్ క్రాస్ రక్త నిధి కేంద్రం లో హెూల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ అందుబాటులో ఉన్నాయి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 16:** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు జిల్లాలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో నమోదు చేసుకుంటే ఉచితంగా రక్తం అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కెసి కెనాల్ కార్యనిర్వహక ఇంజనీర్ కార్యాలయ ఆవరణంలో ఉన్న రెడ్ క్రాస్ రక్త నిల్వ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చైతన్య , ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ బాబు, కోఆర్డినేటర్ అబ్దుల్ సమీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు జిల్లాలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ రక్త నిల్వ కేంద్రంలో నమోదు చేసుకుంటే ఉచితంగా రక్తం అందజేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా రక్త నిల్వ కేంద్రంలో హెూల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ విడివిడిగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 14న ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని రక్తనిధి నిల్వ కేంద్రంలో హెూల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ అందుబాటులో వుంచామన్నారు. అత్యవసరమైన వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రక్త నిల్వ కేంద్రంలో ఉన్న ఫ్రీజర్, ఇంక్యూబేటర్, హాట్ ఎయిర్ ఓవెన్ పరికరాల పనితీరును కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకొని వాటిని



పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా చూడాలన్నారు. అదే విధంగా రక్త నిల్వ కేంద్రంలో ప్రథమ చికిత్సలకు సంబంధించి కూడా అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులను కలెక్టర్ సూచించారు. అనంతరం ఆవరణంలో నీడను ఇచ్చే మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు రక్త నిల్వ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం :సిఐటియు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 16:** రాష్ట్రవ్యాప్తంగా 13000 మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్ర మంత్రి నారాయణ కి సమ్మె నోటీస్ అందజేసిన సమస్యలను పరిష్కారానికి కృషి చేయడం లేదని ఈనెల 20 తర్వాత సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్,యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు కే మొహమ్మద్ గౌస్, యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని,



ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వా హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జూన్ 16:** నంద్యాల జిల్లా లోని శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని వైయస్సార్సీపి కార్యాలయంలో జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటేనే మోసం అంటూ వైసిపి ముద్రించిన వెన్నుపోటు పుస్తకాన్ని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆవిష్కరించారు.కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకుంటూ ప్రజల్లో అసత్య ప్రచారాలు చేస్తుందంటూ కూటమి ప్రభుత్వంపై శిల్పా చక్రపాణి రెడ్డి ఫైర్ అయ్యాడు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో మోసాలు, హత్యలు , అత్యాచారాలు , అఘాయిత్యాలు అక్రమ కేసులు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదంటూ కూటమి ప్రభుత్వాన్ని శిల్పా చక్రపాణి రెడ్డి ఎండగట్టాడు. అలాగే స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి శిల్పా చక్రపాణి రెడ్డి సవాల్ విసిరాడు.వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేయని అభివృద్ధిని సంవత్సరం కాలంలో చేశానని పగడ్బాలు పలుకుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి%ఎ%బహిరంగ చర్చకు సిద్ధమంటూ మాజీ ఎమ్మెల్యే శిల్పా సవాల్ విసిరాడు.అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యేకు ఆయన సొంత ఊరిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అవి కళ్ళకు కనపడతలేదా అంటూ ఎద్దేవా చేశాడు. ఆయన సొంత గ్రామమైన వేల్పనూరులో సచివాలయం , రైతు భరోసా , ప్రభుత్వ ఆసుపత్రి , వ్యవసాయ గోడౌన్లు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి చేశానని..ముందు మీ గ్రామములో చూసుకొని ..రా.. చర్చకు కూర్చుందామని.. ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే శిల్ప సవాల్ విసిరాడు.అంతేకాకుండా ఎమ్మెల్యే మాట్లాడిన ప్రతిసారి రెడ్డి బుక్ లో నా పేరు ఉందని జైల్లో పెడతానని చెప్పడం సిగ్గుచేటుగా ఉందన్నాడు. ఇప్పటికే సంవత్సరకాలం అయింది మరి జైల్లో పెట్టలేదే అంటూ హేలన చేశాడు.ఇంకా నీకు సంవత్సరం టైం ఇస్తున్నా దమ్ముంటే నన్ను జైల్లో పెట్టు నేను మీలా హత్యలు చేయలేదు,అఘాయిత్యాలు చేయలేదు, దుర్మార్గంగా మాట్లాడలేదని అని అన్నారు. నన్ను ఎలా వేస్తావో నేను చూస్తా నన్ను జైల్లో కాదు కదా కనీసం నా వెంట్రుక పీకలేవంటూ సంచలన వ్యాఖ్యలు చేశాడు.

# యోగా చేయండి

## శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందండి..!

**-టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో 5200 మందిచే యోగాభ్యాసనాలు.**

**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 16:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలను ఆచరించి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5200 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించడం, ఏకాగ్రతను పెంచడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు ప్రధానమంత్రి వచ్చిన సందర్భంలో జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వయసు సహకరించకపోయిన ఆరోగ్యం కోసం తాను ప్రతిరోజు నడకతో పాటు స్కిప్పింగ్ చేసే అలవాటు వుండేదన్నారు. కడుపునిండా తిని యోగా చేస్తే ఏం ప్రయోజనం వుండదని, శ్రద్ధ ఆసక్తిని ఉంటేనే యోగా చేయగలుగుతామన్నారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవన శైలిలో యోగాను నిత్యం అలవరచుకుంటే



సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు అన్ని గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 7.6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు అయ్యారని ఎందుకోసం ప్రతి గ్రామ, వార్డు అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం చేపట్టేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. యోగా చేయడం వల్ల కుటుంబాన్ని కార్యాలయాన్ని సమతుల్యం చేస్తూ ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా పనిచేసేందుకు ఉపకరిస్తుందన్నారు. ప్రస్తుతం చేసిన



యోగ ప్రోటోకాల్ ప్రతినిత్యం ఆచరించాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ప్రభుత్వం నెలరోజుల పాటు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని... ఈ మేరకు ఉద్యోగులందరూ నిత్యము యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి సహకరించిన హెల్త్ ఆయుష్ శాఖలను, రామచంద్ర మిషన్ సభ్యులు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ అందరితో కలిసి యోగా చేయడం వల్ల మానసిక ఉత్తేజితంగా ఉందని.. ప్రతినిత్యం అలవరచుకుంటే శరీరారోగ్యం బాగుంటుందన్నారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 5 కోట్ల మందిచే యోగభ్యాసనాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలూం గుహలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం



జరిగిందన్నారు. అదే విధంగా అహెూబిలం, పచ్చర్లలో కూడా యోగ కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. యోగ అనేది మానవ జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో యోగ పట్ల ఆసక్తి ఉండి నమోదు చేసుకున్న 7.60 లక్షల మందికి 380 మాస్టర్ ట్రైనర్స్, 4900 ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.

అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతి

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న నటుడు సుమన్

విజయవాడ,: విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటుకు పూనుకున్నారు. విజయవాడ లేబరు కాలనీ మైదానంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం శంకుస్థాపన చేశారు. ఇంతపెద్ద విగద్రహం మట్టితో చేయడం అభినందనీయమని సీనియర్ నటుడు సుమన్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నటుడు సుమన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహాగణపతిని తయారు చేయడం స్ఫూర్తినీయమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎటువంటి విఘ్నాలు తలెత్తకుండా గణేశుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు వెంకట్ మాట్లాడుతూ వినాయక చవితికి అందరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి ప్రతిమలకు పూజ చేయాలన్న స్ఫూర్తిని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డూండీ గణేష్ సేవా సమితి కలిగించిందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేసి భక్తుల మన్నను పొందామన్నారు. ఈ కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు గడ్డం రవి, ముక్తేశ్వరరావు, సుబ్బారావు, కూటమి నాయకులు శివశర్మ లక్ష్మణరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

---------

## జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం తప్పుడు వాగ్దానాలను తెలిపేందుకే పుస్తకం

### మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్

విజయవాడ,: జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ప్రభుత్వం చేసిన తప్పుడు వాగ్దానాలు ప్రజలకు తెలిసే విధంగా పుస్తకాన్ని ఏర్పాటు చేశాం అన్నారు. కూటమి సర్కార్ కేవలం వైసీపీ పార్టీని ఇబ్బంది పెట్టడం, వైసీపీ కార్యకర్తలని అరెస్టు చేసే పనిలోనే బిజీగా ఉన్నారని వెల్లంపల్లి అన్నారు. ఇక, కూటమి ప్రభుత్వాన్ని దేని గురించి అయినా ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారు అని మాజీ మంత్రి వెల్లంపల్లి పేర్కొన్నారు. ఇక, తల్లికి వందనం అనే పేరుతో రూ. 13 వేల రూపాయలు వేస్తానని చెప్పిన చంద్రబాబు.. ఎంతమంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని, ఇప్పుడు అదే ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు.. గతంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేసినప్పుడు.. ఈ రాష్ట్రం శ్రీలంక అయిపోతుంది, అప్పుల్లో కూరుకుపోయిందని తప్పుడు ప్రచారం చేశారు చంద్రబాబు.. మరి ఇప్పుడు ఈ సంవత్సర కాలంలో చంద్రబాబు ఎంత అప్పు చేసాడో ప్రజలు చెప్పాలి వెల్లంపల్లి శ్రీనివాస్ అడిగారు. అయితే, 40 ఏళ్ల ఎక్స్ పీరియన్స్ ఉందని చెప్పుకొని తిరిగే చంద్రబాబు, దేశంలో మోడీ కంట నేనే సీనియర్ అని చెప్పుకునే ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని వైసీపీ నేత వెల్లంపల్లి పేర్కొన్నారు. చంద్రబాబు అంటే పథకాలు అమలు చేయని వ్యక్తి.. ప్రజలు ఎవరికీ పథకాలు కూడా పథకాలు రావు.. ఎంతసేపు రెడ్ బుక్ అని భయపెట్టేలని తిరుగుతున్నారు.. ఎవరు భయపడడానికి సిద్ధంగా లేరు అన్నారు.

గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ చేరి విధంగా కృషి చేస్తామని వెల్లంపల్లి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.

-------

## పేర్ని నానికి అరెస్ట్ వారంట్



మచిలీపట్నం,: మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నానికి మచిలీపట్నం కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. 2019లో తెలుగుదేశం కార్యకర్త చందు, శ్రీహర్షలపై ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో సాక్షిగా పేర్ని నాని ఉన్నారు. విచారణకు రావాలని పలుమార్లు న్యాయస్థానం ఆదేశించినా.. కోర్టుకు రాకపోవడంతో పేర్ని నానిపై మచిలీపట్నం కోర్టు సీరియస్ అయింది. తదుపరి విచారణకు పేర్ని నానిని హాజరుపరచాలని పోలీసులని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 19వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది.

---------------

## కాకాణి బెయిల్ పిటిషన్ వాయిదా



నెల్లూరు,:క్వార్ట్జ్ అక్రమ తరలింపు వ్యవహారం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. నెల్లూరు ఎస్సీ, ఎస్టీ మెజిస్ట్రేట్ కోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారంటూ మైనింగ్ అధికారి బాలాజీ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిబ్రవరి 16న పొదలకూరు పోలీసులు గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్లను కూడా కేసులో జోడించారు. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడి (ఏ4)గా ఉన్నారు.

---------

## సిఎం హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు

### సమగ్ర నివేదిక ఇవ్వాలని డిజిపి ఆదేశాలు



అమరావతి,:ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటనలకు తరచూ వాడే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు వస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశించారు. తాజాగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్.. అమరావతి నుంచి ఆ హెలికాప్టర్‌లోనే తిరుపతి వెళ్లారు. అక్కడి నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఇదే హెలికాప్టర్‌లో వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేశారు. అయితే, ఆయన తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం బయటపడింది. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనలకు వెళ్తున్నప్పుడు జీఎంఆర్ సంస్థకు చెందిన హెలికాప్టర్‌ను వాడుతుంటారు. అయితే, ఈ హెలికాప్టర్‌తో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అధికార వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం పర్యటనను కేంద్ర మంత్రి రద్దు చేసుకున్నారు. తరచూ ఈ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ వినియోగించవచ్చా? లేదా?స్పష్టంగా పేర్కొంటూ ఒక నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం



**జూన్ 16 ఆంధ్ర ప్రగతి:**
ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి. ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హర్మూజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హర్మూజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్జీ దిగుమతుల్లో సగానికిపైగా హర్మూజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

## తెలంగాణకు మరో 7 కొత్త నవోదయ విద్యాలయాలు మంజూరు

### భద్రాద్రి, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు




**జూన్ 16 ఆంధ్ర ప్రగతి:**
తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి కొత్తగా మరో ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను (జేఎన్‌వీ) మంజూరు చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను సోమవారం జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్‌లోనే ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటుకు సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ, ఇప్పుడు పరిపాలనాపరమైన అనుమతులు ఖరారయ్యాయి. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య మరింత మంది విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులోకి రానుంది.

కేంద్రం తాజాగా మంజూరు చేసిన ఏడు నవోదయ విద్యాలయాలను భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కరీంనగర్, కుమురంభీం ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, నల్గొండ, కామారెడ్డి, వరంగల్, రంగారెడ్డి, సిద్దిపేట, ఖమ్మం జిల్లాల్లో కలిపి మొత్తం 9 నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. ఈ కొత్త వాటితో కలిపి రాష్ట్రంలో జేఎన్‌వీల సంఖ్య 16కు చేరుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 28 కొత్త నవోదయ విద్యాలయాలు, 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఇందులో భాగంగానే తెలంగాణకు ఈ ఏడు విద్యాలయాలు దక్కాయి.

ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటు, నిర్వహణ కోసం 2024-29 మధ్య కాలంలో సుమారు రూ.2,359 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇందులో భవన నిర్మాణాల వంటి మూలధన వ్యయం రూ.1,944 కోట్లు కాగా, నిర్వహణ ఖర్చు రూ.415 కోట్లుగా ఉంటుందని కేంద్రం పేర్కొంది. తెలంగాణ విద్యాశాఖ అధికారులు ఇప్పటికే నవోదయ విద్యాలయ సమితి అధికారులతో సమావేశమై కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ ఏడు కొత్త విద్యాలయాల్లో తాజా విద్యా సంవత్సరం, అంటే జులై 14 నుంచి తరగతులు ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## టమాటా రైతును కోలుకోలేని దెబ్బ తీస్తున్న 'ఊజీ ఈగ'



**జూన్ 16 ఆంధ్ర ప్రగతి:**
చిత్తూరు జిల్లా టమాటా రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పండించిన పంటకు సరైన ధర దొరక్క అల్లాడుతుంటే, ఇప్పుడు 'ఊజీ ఈగ' రూపంలో మరో పెనుముప్పు వారిని చుట్టుముట్టింది. ఈ ఈగ దాడి వల్ల టమాటా నాణ్యత దారుణంగా పడిపోవడంతో, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలుదారులు కూడా ముందుకు రాకపోవడంతో, వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రస్తుత సీజన్‌లో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా రైతులు పెద్ద ఎత్తున టమాటా పంటను సాగు చేశారు. దిగుబడి కూడా ఆశించిన స్థాయిలోనే వచ్చింది. అయితే, 'ఊజీ ఈగ' ప్రభావంతో పంట నాణ్యత పూర్తిగా దెబ్బతింది. ఈగ సోకిన కాయలు రూపు కోల్పోయి, త్వరగా కుళ్లిపోతున్నాయి. దీంతో మార్కెట్‌లో వాటికి ఏమాత్రం డిమాండ్ లేకుండా పోయింది. మంచి దిగుబడి కళ్లముందు ఉన్నప్పటికీ, అది చేతికి అందే పరిస్థితి లేకపోవడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు.

ధరల విషయంలో ఇప్పటికే తీవ్ర నిరాశలో ఉన్న రైతులకు, ఈ 'ఊజీ ఈగ' సమస్య మరింత భారంగా మారింది. మార్కెట్‌కు తీసుకెళ్లినా నాణ్యత లేని టమాటాలను కొనేందుకు వ్యాపారులు నిరాకరిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో, రైతులు తమ పంటలో నాణ్యంగా ఉన్న కొద్దిపాటి కాయలను మాత్రమే ఏరివేసి అమ్ముకోవాల్సి వస్తోంది. మిగిలిన పంటను, ముఖ్యంగా 'ఊజీ ఈగ' సోకిన టమాటాలను ఏం చేయాలో తెలియక, రోడ్ల పక్కన, పొలాల గట్ల వెంబడి పారబోస్తున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, రేయింబవళ్లు కష్టపడి పండించిన పంట కళ్లెదుటే నాశనమవుతుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ 'ఊజీ ఈగ' బెడద నుంచి తమను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## బీసీసీఐపై తీవ్ర ఆరోపణలు చేసిన

# యువీ తండ్రి యోగరాజ్ సింగ్

భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. 2011లో భారత జట్టు ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, నాటి బీసీసీఐ సెలెక్టర్లు పలువురు సీనియర్ ఆటగాళ్ల కెరీర్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారని ఆయన మండిపడ్డారు. ఇటీవల ఓ క్రీడా ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2011-12 సంవత్సరాల్లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలలో భారత జట్టు ఘోరంగా విఫలమైన అనంతరం, ఏకంగా ఏడుగురు కీలక ఆటగాళ్లను పాతాళంలోకి తొక్కేశారని యోగరాజ్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు."ఎలాంటి కారణం లేకుండా మీరు ఆ కుర్రాళ్లను నాశనం చేశారు," అంటూ యోగరాజ్ సింగ్ ఆనాటి సెలెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో కీలక సభ్యులైన గౌతమ్ గంభీర్, యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్, మహమ్మద్ కైఫ్, వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ వంటి వారిని క్రమంగా పక్కన పెట్టారని ఆయన ఆరోపించారు. రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ ఆ తర్వాత టెస్ట్



క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించగా, మిగిలిన ఆటగాళ్లను అన్ని ఫార్మాట్ల నుంచి దశలవారీగా తప్పించారని, 2015 ప్రపంచ కప్ ప్రణాళికల్లో వారికి చోటు దక్కకుండా చేశారని యోగరాజ్ సింగ్ గుర్తు చేశారు.ఆ సమయంలో ఎంఎస్ ధోనీ కెప్టెన్సీ చుట్టూ నెలకొన్న గందరగోళాన్ని కూడా యోగరాజ్ సింగ్ ప్రస్తావించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు 0-4 తేడాతో వైట్‌వాష్ అయిన తర్వాత, మాజీ క్రికెటర్ మొహిందర్ అమర్నాథ్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ధోనీని కెప్టెన్సీ నుంచి తొలగించాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. అయితే, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు ఎన్. శ్రీనివాసన్ జోక్యం చేసుకుని ఆ నిర్ణయాన్ని అడ్డుకున్నారని యోగరాజ్ సింగ్ ఆరోపించారు.గతంలో, 2012లో సీఎన్ఎన్-ఐబీఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మొహిందర్ అమర్నాథ్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. సెలెక్టర్లను స్వతంత్రంగా పనిచేయనివ్వడం లేదని, భారత క్రికెట్ ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ తమకు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు యోగరాజ్ గుర్తు చేశారు. అంతర్గత ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, ధోనీ 2014 చివరి వరకు టెస్టుల్లో కెప్టెన్‌గా కొనసాగాడు. ఆ తర్వాత 2017 జనవరి వరకు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో జట్టును నడిపించాడు. అనంతరం విరాట్ కోహ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు.



# వైజాగ్ లో టీమిండియా మ్యాచ్..
# కివీస్ తో తలపడనున్న భారత్

ఆంధ్రప్రదేశ్ లోని క్రికెట్ అభిమానులకు, ముఖ్యంగా విశాఖపట్నం వాసులకు శుభవార్త.. త్వరలో విశాఖలో టీమిండియా మ్యాచ్ జరగనుంది. వచ్చే ఏడాది ప్రారంభంలో న్యూజిలాండ్ తో టీ20 సిరీస్ జరగనుంది. ఐదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో నాలుగవ టీ20 మ్యాచ్ కు విశాఖపట్నం వేదిక కానున్నట్లు సమాచారం.2026 జనవరి 21 నుంచి జనవరి 31 వరకు భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా నాలుగవ టీ20 మ్యాచ్‌ను జనవరి 28న విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దీంతో స్థానిక క్రికెట్ ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా హైదరాబాద్ లేదా వైజాగ్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌లు పెద్దగా జరగకపోవడం, కేవలం ఐపీఎల్ మ్యాచ్‌లకే పరిమితం కావడంతో ఈ వార్త ప్రాధాన్యతను సంతరించుకుంది.అయితే, ఈ సిరీస్ కు సంబంధించిన మ్యాచ్‌ల వేదికల్లో హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియానికి చోటు దక్కలేదని తెలుస్తోంది. కేవలం విశాఖపట్నంలో మాత్రమే ఒక టీ20 మ్యాచ్ జరగనుండగా, మిగిలిన నాలుగు మ్యాచ్‌లను నాగ్‌పూర్, రాయ్‌పూర్, గువహటి మరియు తిరువనంతపురం నగరాల్లో నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ వార్తల నేపథ్యంలో, మ్యాచ్ టికెట్ల కోసం ఇప్పటినుంచే సిద్ధం కావాలంటూ కొందరు అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే, దీనిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




# పీడకలలా అరంగేట్రం..
# 4 ఓవర్లలో 81 పరుగులు..
# ఐర్లాండ్ బౌలర్ చెత్త రికార్డు!

ఐర్లాండ్ ఫాస్ట్ బౌలర్ లియామ్ మెక్కార్తీ నిన్న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అయితే, ఈ అరంగేట్ర మ్యాచ్ అతనికి పీడకలను మిగిల్చింది. ఐర్లాండ్‌లోని బ్రెడీలో జరిగిన ఈ మ్యాచ్‌లో అతను వేసిన నాలుగు ఓవర్ల కోటాలో ఏకంగా 81 పరుగులు ఇచ్చాడు. దీంతో టీ20లలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న రెండో బౌలర్‌గా లియామ్ అవాంఛిత రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ జాబితాలో గాంబియాకు చెందిన మూసా జోబర్తే 93 రన్స్‌తో టాప్‌లో ఉన్నాడు. జింబాబ్వేపై అతడు ఈ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అతని తర్వాత ఇప్పుడు లియామ్ రెండో స్థానాన్ని ఆక్రమించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దాంతో బ్యాటింగ్‌కి దిగిన కరేబియన్ జట్టు అరంగేట్ర బౌలర్ అయిన లియామ్ మెక్కార్తీ బౌలింగ్‌లో భారీగా పరుగులు రాబట్టుకుంది. వెస్టిండీస్ ఇన్నింగ్స్ ఐదవ ఓవర్‌లో అతడు బౌలింగ్‌కు దిగాడు. తొలి ఓవర్‌లోనే ఏకంగా 21 పరుగులు సమర్పించుకున్నాడు.

ఆ తర్వాత తన రెండవ ఓవర్ వేసిన లియామ్.. అందులో 24 పరుగులు ఇచ్చాడు. విండీస్ బ్యాటర్ లూయిస్ మొదటి నాలుగు బంతుల్లో 6, 4, 4, 4 పరుగులు సాధించాడు. అనంతరం హోప్ చివరి బంతికి మరో సిక్సర్ బాదడంతో మొత్తం 24 రన్స్ వచ్చాయి. ఇక, మూడో ఓవర్‌లో 18 రన్స్ ఇచ్చిన లియామ్... నాలుగో ఓవర్‌లోనూ సేమ్ సీన్ రీపిట్ అయింది. ఆఖరి ఓవర్‌లో కూడా 18 పరుగులు సమర్పించుకుని, మొత్తంగా తన నాలుగు ఓవర్ల కోటాలో 81 రన్స్ ఇచ్చాడు. దీంతో విండీస్ జట్టు తొలుత నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. 257 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన ఐర్లాండ్ నిర్ణీత ఓవర్లలో 194 పరుగులకే పరిమితమైంది. దీంతో కరేబియన్ జట్టు 62 పరుగుల తేడాతో బంపర్ విక్టరీ నమోదు చేసింది.

# నన్ను రిటైర్ అవ్వమన్నాడు..
## కరుణ్ నాయర్ సంచలన వ్యాఖ్యలు!



భారత జట్టులో చోటు దక్కించుకోవడం కంటే కూడా రీఎంట్రీ ఇవ్వడం చాలా కష్టం. ఎందుకంటే ఎక్కువగా విఫలమైన ఆటగాళ్లే జట్టుకు దూరమవుతారు. వాళ్ల మీద ఫెయిల్యూర్ స్టాంప్ పడిపోతుంది. అలాంటి వాళ్లు తిరిగి టీమిండియాలోకి కమ్‌బ్యాక్ ఇవ్వడం అంత ఈజీ కాదు. బెస్ట్ పెర్ఫార్మెన్స్‌లు ఇస్తూ చాన్నాళ్ల పాటు వేచిచూడక తప్పదు. తీవ్రపోటీని తట్టుకొని అద్భుతంగా రాణించగలగాలి. దీనికి తోడు అదృష్టం కూడా తోడవ్వాలి లేదంటే రీఎంట్రీ కష్టమే. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ విషయంలోనూ ఇదే జరిగింది. ట్రిపుల్ సెంచరీ కొట్టాక టీమిండియాకు దూరమైన అతడు.. ఎట్టకేలకు 8 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్ సిరీస్‌తో కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ తరుణంలో ఓ భారత స్టార్ తనను రిటైర్ అవ్వమన్నాడంటూ అతడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'ఓ టీమిండియా క్రికెటర్ నన్ను పిలిచాడు. నువ్వు రిటైర్ అయిపో అని సలహా ఇచ్చాడు. ప్రపంచవ్యాప్తంగా అనేక క్రికెట్ లీగ్స్ జరుగుతున్నాయి. కాబట్టి రిటైర్ అయ్యాక వాటిల్లో ఆడితే నీకు బాగా డబ్బు వస్తుందని సూచించాడు' అని కరుణ్ నాయర్ రివీల్ చేశాడు. ఆ క్రికెటర్ సలహా విని రిటైర్‌మెంట్ తీసుకోవడం పెద్ద విషయం కాదని.. కానీ తనకు డబ్బుల కంటే సవాళ్లను ఎదుర్కోవడమే చాలా ఇష్టమని చెప్పుకొచ్చాడు. ఎప్పటికైనా భారత జట్టుకు తిరిగి ఆడాలనే కోరికతోనే ఇన్నాళ్లు దేశవాళీ క్రికెట్‌లో కొనసాగానని నాయర్ పేర్కొన్నాడు.

# మహిళల వరల్డ్ కప్ లో భారత్ వర్సెస్ పాకిస్థాన్..

## అక్టోబర్ 5న కొలంబో వేదికగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్




పుష్కర కాలం తర్వాత భారత్ మహిళల వన్డే ప్రపంచ కప్‌కు ఈ ఏడాది మనదేశం ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమవుతుంది. భారత్ చివరిసారిగా ఈ ఈవెంట్‌కు 2013లో ఆతిథ్యం ఇచ్చింది. ఇక, ఇండియా ఆతిథ్యం ఇస్తున్న ఈ ఐసీసీ టోర్నీలో దాయాదుల పోరు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈ మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుంది అని ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, తాజాగా ఐసీసీ ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరిగే వేదిక, తేదీని ప్రకటించింది. అక్టోబర్ 5న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో దాయాదుల పోరు జరగనుంది. కాగా, బీసీసీఐ, పీసీబీ మధ్య హైబ్రిడ్ హోస్టింగ్ ఒప్పందంలో భాగంగా పాక్ తన అన్ని మ్యాచ్‌లను కొలంబోలో ఆడుతుంది.

భారత్ ఆడే మ్యాచ్‌ల షెడ్యూల్ ఇలా..

భారత్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 30న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో శ్రీలంకతో ఆడనుంది. ఆ తర్వాత అక్టోబర్ 5న కొలంబో వేదికగా పాక్‌తో ఆడుతుంది. అనంతరం అక్టోబర్ 9న విశాఖపట్నంలో దక్షిణాఫ్రికాతో భారత్ తలపడుతుంది. ఆ తర్వాత వరుసగా అక్టోబర్ 12న ఇదే వేదికలో ఆస్ట్రేలియాతో, అక్టోబర్ 19న ఇండోర్‌లో ఇంగ్లాండ్‌తో, అక్టోబర్ 23న గౌహతిలో న్యూజిలాండ్‌తో, అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో లీగ్ స్టేజీని ముగించనుంది.

టోర్నమెంట్ ఫార్మాట్, వేదికలు

బెంగళూరు, ఇండోర్, గువహతి, విశాఖపట్నం, కొలంబో ఈ ఐదు వేదికలలో మొత్తం 28 లీగ్ మ్యాచ్‌లు, మూడు నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసారి కూడా 2022లో లానే రౌండ్-రాబిన్ విధానంలోనే టోర్నీ జరుగుతుంది. లీగ్ దశలో ఎనిమిది జట్లు ఒకదానితో ఒకటి ఒకసారి ఆడతాయి. అందులో టాప్-4 జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

మొదటి సెమీ-ఫైనల్: అక్టోబర్ 29 (గువహతి లేదా కొలంబో)

రెండో సెమీ-ఫైనల్: అక్టోబర్ 30 (బెంగళూరు)

ఫైనల్: నవంబర్ 2 (బెంగళూరు లేదా కొలంబో)

ఈసారి టోర్నీకి అర్హత సాధించిన ఎనిమిది జట్లు: భారత్ (ఆతిథ్య దేశం), ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్.

## అద్భుత శతకంతో

# అదరగొట్టిన శార్దూల్ ఠాకూర్



ఇంగ్లండ్‌తో కీలకమైన టెస్ట్ సిరీస్‌కు ముందు భారత ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. బెకెన్‌హామ్‌లో నిన్న జరిగిన ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లో శార్దూల్ అజేయ శతకంతో చెలరేగాడు. కేవలం 68 బంతుల్లోనే 122 పరుగులు బాదాడు. తద్వారా తానెంతటి కీలక ఆటగాడో మరోసారి నిరూపించుకున్నాడు. 2023 తర్వాత టెస్ట్ క్రికెట్‌కు దూరంగా ఉన్న శార్దూల్.. ఈ ప్రదర్శనతో తిరిగి జట్టులో స్థానం కోసం గట్టి పోటీనిస్తున్నాడు.ఈ మ్యాచ్‌లో భారత ప్రధాన జట్టు, ఇండియా-ఏ టీమ్ తలపడ్డాయి. ఇండియా-ఏ తరఫున బరిలోకి దిగిన శార్దూల్.. మూడో రోజు ఆటను 19 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ప్రారంభించాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడి, వేగంగా పరుగులు సాధించాడు. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ వంటి స్టార్ పేసర్లున్న నాణ్యమైన బౌలింగ్ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొని పవర్ హిట్టింగ్, నాణ్యమైన క్రికెట్ షాట్లతో సెంచరీ పూర్తి చేశాడు. ఇక, ఇదే మ్యాచ్‌లో రెండో రోజు సర్ఫరాజ్ ఖాన్ కూడా కేవలం 76 బంతుల్లో 101 పరుగులు చేసి భారత శిబిరంలో ఉత్సాహాన్ని నింపాడు. నాలుగు రోజుల పాటు జరగాల్సిన ఈ ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌ను జట్టు యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు మూడో రోజే ముగించారు. జూన్ 20న లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో ప్రారంభం కానున్న తొలి టెస్టుకు ముందు ఆటగాళ్లకు కాస్త విశ్రాంతి లభించనుంది. కొత్త సారథి శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది. శార్దూల్ ఠాకూర్ ఈ మ్యాచ్‌లో సెంచరీతో పాటు నాలుగు వికెట్లు కూడా పడగొట్టడం విశేషం. ఈ ఆల్‌రౌండ్ ప్రదర్శన, తుది జట్టులో అతని స్థానానికి మరింత బలాన్ని చేకూర్చింది. బ్యాట్, బంతితో రాణించగల సామర్థ్యం ఉన్న శార్దూల్, కీలకమైన ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు సెలెక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించాడు. కీలక సిరీస్‌కు వ్యూహరచన చేస్తున్న సెలెక్టర్లకు శార్దూల్ ప్రదర్శన మరిన్ని సానుకూల అంశాలను అందించిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# 'రాజాసాబ్' టీజర్ వచ్చేసింది..

## వింటేజ్ ప్రభాస్ లుక్‌కి అభిమానులు ఫిదా!



అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన డార్లింగ్ ప్రభాస్ 'రాజాసాబ్' మూవీ టీజర్ విడుదలైంది. క్రేజీ డైరెక్టర్ మారుతి, ప్రభాస్ కాంబినేషన్ లో వస్తున్న కామెడీ హారర్ జోనర్ సినిమా ఇది. టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్ హైలైట్ అని చెప్పాలి. టీజర్‌లో వింటేజ్ ప్రభాస్ లుక్‌కి అభిమానులు ఫిదా అవుతున్నారు. నవ్వు తెప్పించే డైలాగ్స్, హారర్ ఎలివేషన్స్‌తో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రెబల్ స్టార్ సరసన కథానాయికలుగా నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు. 'సలార్', 'కల్కి ఏడీ 2898' వంటి వరుస హిట్ల తర్వాత ప్రభాస్ నటించిన మూవీ కావడంతో 'రాజాసాబ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక, తాజాగా విడుదలైన టీజర్ చూస్తుంటే.. ఆ అంచనాలను అందుకునేలానే ఉంది. తమన్ మ్యూజిక్ ఈ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పాలి. టీజర్‌లో హారర్ ఎలివేషన్స్ సీన్లకు అదిరిపోయే బీజీఎం ఇచ్చారు తమన్. థియేటర్లలో ఇది మరింత ప్రత్యేకంగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. డిసెంబర్ 5న 'రాజాసాబ్' ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 500 రూపాయలతో ముంబైలో దిగిన దిశాపటానీ!




'లోఫర్' తో టాలీవుడ్ కి పరిచయమైన దిశాపటానీ జర్నీ తెలిసిందే. నటిగానూ ఇదే తొలి చిత్రం కావడంతో? చాలా ఆశలతో లాంచ్ అయింది గానీ...అటుపై తెలుగులో ఛాన్సులందుకోలేకపోయింది. కానీ బాలీవుడ్ లో మాత్రం బిజీ అయింది. అందం..అభినయానికి హిందీ పరిశ్రమ ప్రోత్సహించడంతో అవకాశాలు అందుకుంటుంది. 'కల్కి 2898' లో నూ అమ్మడు నటించిన సంగతి తెలిసిందే. సినిమాలో దిశా పటానీ కీలక పాత్రలో అలరించింది. తమిళ్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ అక్కడా కలిసి రాలేదు. 'కంగువ'లో ఈ భామనే నటించింది. కానీ ఫలితం నిరాశపరిచిన సంగతి తెలిసిందే. తాజాగా దిశా పటానీ ముంబైకి ఎలా ల్యాండ్ అయిందన్న విషయాన్ని రివీల్ చేసింది. 'చేతిలో 500 రూపాయలతో ముంబైలో దిగాను. అలాగే ఆడిషన్లకు వెళ్లేదాన్ని. ఎక్కువగా టీవీ వాణిజ్య ప్రకటనల కోసం వెళ్లాను. ఈ క్రమంలోనే ఓ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. అదే నా మొదటి చిత్రం. కానీ ఆ సినిమా ప్రారంభం కావడానికి ముందే నన్ను తొలగించారు. నా స్థానంలో మరో నటిని తీసుకున్నారు. ఈ విషయంలో నేనేం బాధపడలేదు. కానీ ప్రతీది జరగడానికి ఓ కారణం ఉంటుంది. తిరస్కరణలు నన్ను మరింత రాటు దేలేలా చేసాయి. ఈ దశలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఏ నాడు వెనక్కి తగ్గలేదు. పని చేసుకుంటూ వెళ్లడమే నేర్చుకున్నాను. అదే నాకు గొప్ప కెరీర్ ను అందించింది. ఈ క్రమంలో అవమానాలు..హేళనలు సహజం. వాటిని పట్టిం చుకుంటే జీవితంలో ముందుకెళ్లలేం ' అని తెలిపింది. దిశా పటానీ కుంగ్ ఫూ యోగా అనే చైనా చిత్రం లోనూ నటించింది. ఇందులో జాకీ చాన్ నటించారు. ఇదే సినిమాతో మరికొంత మంది బాలీవుడ్ భామలు నటించారు.

# అఖిల్ లెనిన్ లో ఊహించని సర్ ప్రైజ్..?

అక్కినేని అఖిల్ ఏజెంట్ తర్వాత లెనిన్ సినిమాతో వస్తున్నాడని తెలిసిందే. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ మూవీస్ కలిసి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మురళి కిషోర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కిరణ్ అబ్బవరం తో వినరో భాగ్యము విష్ణు కథ తీసి సక్సెస్ అందుకున్న మురళి కిషోర్ నెక్స్ట్ ఛాన్స్ కి కాస్త టైం తీసుకున్నా ఈసారి మరింత క్రేజీ సినిమాతో రాబోతున్నాడని అర్థమవుతుంది. అఖిల్ సినిమాపై రకరకాల రూమర్స్ వచ్చాయి. ఏజెంట్ తర్వాత రెండేళ్లు అఖిల్ ఖాళీగా ఉన్నాడు. ఐతే అఖిల్ సినిమా అప్డేట్ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కి లెనిన్ అంటూ వచ్చిన టీజర్ సూపర్ బజ్ ఏర్పరచుకుంది. ఫస్ట్ లుక్ టీజర్ తోనే సినిమాపై ఒక ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ఐతే ఈ సినిమా నిర్మాణంలో కింగ్ నాగార్జున కూడా భాగం అవుతున్నారు. అఖిల్ కి ఎలాగైనా ఒక సూపర్ హిట్ ఇవ్వాలనే ఆలోచనతో నాగార్జున ఈ సినిమా నిర్మాణంలో భాగమయ్యారని తెలుస్తుంది. ఐతే కేవలం నిర్మంచడమే కాదు నాగర్జున అఖిల్ లెనిన్ ఒక సర్ ప్రైజ్ క్యామియో కూడా చేస్తారంటూ టాక్ వినబడుతుంది. నాగార్జున సినిమాల్లో అఖిల్ క్యామియో తెలిసిందే. అఖిల్ తొలిసారి స్క్రీన్ మీద కనిపించింది మనం సినిమాలోనే. ఇక ఆ తర్వాత మళ్లీ ఇద్దరు కలిసి తెర మీద కనిపించలేదు. నాగార్జున, అఖిల్ మల్టీస్టారర్ కథలు వెతుకుతున్నా ఏది అంతగా నచ్చట్లేదు అందుకే అఖిల్ చేస్తున్న లెనిన్ లో ఈసారి నాగార్జున క్యామియో రోల్ చేస్తున్నారని తెలుస్తుంది. అదే నిజం అయితే అఖిల్ సినిమాకు సూపర్ బూస్ట్ వస్తుందని చెప్పొచ్చు. అక్కినేని హీరోల్లో నాగ చైతన్య తనకు సూటయ్యే కథలు చేస్తూ కెరీర్ నడిపిస్తున్నాడు. అఖిల్ కూడా ఏజెంట్ తర్వాత నిరీక్షణకు బ్రేక్ ఇచ్చి లెనిన్ తో వస్తున్నాడు. నాగార్జున కూడా సినిమాలో కనిపిస్తే సినిమాకు మరింత క్రేజ్ ఉంటుంది. మరి లెనిన్ లో కింగ్ ఉన్నాడా లేడా అన్నది త్వరలో తెలుస్తుంది. అఖిల్ ఈ సినిమా తర్వాత ఏమాత్రం లేట్ చేయకుండా మరో సినిమా చేసేలా ప్లాన్ చేస్తున్నాడు. హొంబలె ప్రొడక్షన్స్, యువి క్రియేషన్స్ అఖిల్ తో సినిమాలు చేసేందుకు రెడీగా ఉన్నట్టు టాక్. ఐతే ఆ బ్యానర్ లు చేసే సినిమాలు పాన్ ఇండియా ప్రాజెక్ట్ లు అని తెలుస్తుంది. మరి అఖిల్ నెక్స్ట్ సినిమాల అప్డేట్ బయటకు రావాల్సి ఉంది.







# 'మహానటి'తో సుహాస్ చిత్రం..

రొటీన్ సినిమాలు కాకుండా.. వైవిధ్యమైన సినిమాలు ఎంపిక చేసుకుంటూ.. కెరీర్‌లో ముందుకెళుతుంది నటి కీర్తి సురేష్ ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'ఉప్పు కప్పురంబు'. ఈ సినిమాలో సుహాస్ హీరోగా నటిస్తున్నాడు. ఐవి శశి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని ఎల్లనార్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధిక లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ మురళీకృష్ణ కథను అందించారు.ఒక గ్రామం అసాధారణమైన సంక్షోభాన్ని ఎదుర్కోవడం.. అక్కడి ప్రజలు దానిని ఎలా పరిష్కరించుకుంటారు.. కీర్తికి ఆ గ్రామానికి ఉన్న సంబంధం ఏంటి అనే కథనంతో ఈ సినిమా తెరకెక్కినట్టు తెలుస్తోంది. అమెజాన్ ప్రైమ్ ఒరిజినల్ మూవీగా ఇది సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని చిత్ర యూనిట్ వెల్లడించింది. జూలై 4వ తేదీన ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందుకు సంబంధించి ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి రానుంది.




# రామ్, ఉపేంద్రపై కీలక సన్నివేశాలు

%ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన సూపర్ స్టార్ సూర్యకుమార్ అనే పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫాక్టరీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్, ఉపేంద్ర పాల్గొంటున్నారు. కీలక టాకీ పార్ట్ షూట్ చేస్తున్నారు. రామ్, ఉపేంద్ర కాంబినేషన్‌లో వచ్చే ఈ సీన్స్ సినిమాలో మేజర్ హైలెట్‌గా ఉండబోతున్నాయి. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్స్ కథానాయికగా నటిస్తోంది.

# గతంలో కంటే ఇప్పుడే నేను బాగున్నా: సమంత



సినీ నటి సమంత తన తాజా ఇంటర్వ్యూలో జీవితం, విజయం, వ్యక్తిగత ఎదుగుదలపై పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. గత కొంతకాలంగా వెండితెరకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం తాను మానసికంగా ఎంతో దృఢంగా, సంతోషంగా ఉన్నానని ఆమె తెలిపారు. నాగచైతన్యతో విడిపోయిన తర్వాత ఒంటరిగానే జీవితాన్ని సాగిస్తున్న సమంత, ప్రస్తుతం తన కెరీర్‌పై పూర్తి దృష్టి సారించారు.ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ, "కీర్తి ప్రతిష్టలకు అతీతంగా, స్వేచ్ఛగా జీవితాన్ని గడపడమే నిజమైన విజయమని నేను భావిస్తున్నాను. గత రెండేళ్లుగా నేను నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాలేదు. ఈ విరామంలో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను, వ్యక్తిగతంగా ఎంతో సాధించాను. జీవితంలో ఒకే వృత్తానికి పరిమితం కాకుండా స్వేచ్ఛగా వృద్ధిలోకి రావడం, పరిణితి సాధించడం అన్నింటికంటే ముఖ్యం" అని వివరించారు.తనకు రెండేళ్లుగా విజయాలు లేవని చాలా మంది అనుకోవచ్చని, కానీ గతంలో కంటే ఇప్పుడు తాను మెరుగ్గా ఉన్నానని సమంత పేర్కొన్నారు. "ప్రతి రోజూ ఉత్సాహంగా నిద్రలేస్తున్నాను. నా జీవితాశయం దిశగా స్పష్టమైన ఆలోచనలతో ముందుకు సాగుతున్నాను. ఒక రకంగా చెప్పాలంటే, ఇప్పుడే నేను ఉన్నతమైన విజయాలను ఆస్వాదిస్తున్నాను" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ప్రస్తుతం సమంత స్వీయ నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నారు. దీంతో పాటు, హిందీలో 'రక్త్ బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లో కూడా కనిపించనున్నారు.